సూర్య వాస్తవం
Truth of News
http://www.suryavastavam.in

జనరల్ న్యూస్

గురువారం
14 ఆగస్టు 2025



## చిట్టి చేతుల్లో మట్టి గణపయ్య



**అనంతపురం - సూర్య వాస్తవం, ఆగస్టు 27:** వారందరూ ప్లే స్కూల్లో చదువుకుంటున్న చిన్నారులే. అయితే కొండంత స్వామిని తమ అరచేతుల్లో మట్టి గణపయ్యను తయారుచేసి భక్తిని చాటుకున్నారు. అనంతపురం నగరంలోని స్థానిక సాయి నగర్ మొదటి క్రాసులో రామన్ ప్లే స్కూల్ చిన్నారులు మంగళవారం నాడు వినాయక చవితి సందర్భంగా తమ చిట్టి చేతులతో మట్టి గణపతులను తయారు చేశారు. టీచర్ల పర్యవేక్షణలో తమ సృజనను మరింత పదును పెట్టుకొని చేసిన మట్టి వినాయకులు ముద్దుగా అందరిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ రామన్, తిరుమల దేవి మాట్లాడుతూ పర్యావరణహితం కోసం గత కొన్నేళ్లుగా మట్టి గణపతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. దానికి తోడు చిన్నారుల్లోని సృజనను వెలికి తీయడానికి వినాయక చవితి చక్కటి వేదికగా మారిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఇంట మట్టి గణపయ్యలనే పూజించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నది.



# ఆదర్శంగా నిలిచిన కమ్మూరు మట్టి మహాగణపతి


### కమ్మూరు కింగ్స్ యూత్, వాల్మీకి యూత్ ప్రెసిడెంట్ వీర ఆధ్వర్యంలో కొలువైన గణపయ్య






**అనంతపురం - సూర్య వాస్తవం, ఆగస్టు 27:**
అనంతపురం జిల్లా కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో కమ్మూరు కింగ్స్ యూత్, వాల్మీకి కూడేరు మండల యూత్ ప్రెసిడెంట్ వీర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో కొలువై దర్శనమిస్తున్న మట్టి మహా గణపయ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ సందర్భంగా వీర మాట్లాడుతూ...మట్టి వినా యకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలను కోరారు. మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అనే నినాదంతో కమ్మూరు కింగ్స్ యూత్ పర్యావరణానికి హాని చెయ్యని మట్టి వినాయకుడిని ప్రతిష్టించారు. మట్టి గణపయ్యను దర్శించుకునేందుకు కమ్మూరు గ్రామస్తులు, పిల్లలు ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు.


## ప్రత్యేక ఆకర్షణలో ఉమానగర్ వినాయకుడు





**అనంతపురం - సూర్య వాస్తవం, ఆగస్టు 27:** అనంతపురం నగరం లోని ఉమ నగర్ యాత్ ఆధ్వర్యంలో కొలువు తిరిన నెమలి పై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వినాయకుడిని దర్శించుకునేందుకు నగరవాసులు, పిల్లలు ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు. కాలనీ వాసులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణి చేశారు. గణపతి నవరాత్రుల సమయంలో చిన్న పిల్లలు ఎంతో ఉత్సాహంగా, సరదాగా డాన్సలు చేస్తూ గణపతిని కొలుచుకున్నారు.

## బాదం గణపయ్య అదుర్స్...



**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 27**
అనంతపురం జిల్లా వ్యాప్తంగా గణేష ఉత్సవాల సందడి మొదలైంది. ప్రత్యేకంగా నిలిచిన మండపాలతో పాటు.. ప్రముఖ ఆలయాల్లోనూ వేడుకలు నిర్వహిస్తున్నారు. అయితే అనంతపురం నగరంలో రంగస్వామి నగర్ యూత్ ఆధ్వర్యంలో కొలువై దర్శనమిస్తున్న బాదం గణపయ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. అనంతపురం నగరంలోని స్థానిక రంగస్వామి నగర్ యాత్ ఆధ్వర్యంలో భరత్ విద్యానికేతన్ స్కూల్ లో కొలువు తిరిన బాదం వినాయకుడిని దర్శించుకునేందుకు నగరవాసులు, పిల్లలు ఎంతో ఉత్సాహం చూపిస్తున్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )